
# ఇదిగో నా మనసు

ఏడులి రాధాకృష్ణ




(గత సంచిక తరువాయి)

తేడా వస్తే దగ్గర ఉంచుకున్న బాంబులు విసరుతారని.. ప్రాణాలు తీయడానికి కూడా వెనుకాడబోరని విని జనాలని అసహ్యించు కున్నాడు. చిన్నచూపు చూశాడు. కానీ ఆ అమ్మాయిని చూసిన తరువాత దృఢమైన తనలోని అభిప్రాయానికి కొత్త భావాన్ని సూచిస్తున్నట్లుంది.

"సార్! దీసీజ్ ద రిజల్ట్ ఆఫ్ లేటెస్ట్ శాంపిల్" తలుపు తోసుకు వచ్చిన శ్రీనీలను అలా కూర్చోమని సోఫా చూపించాడు.

గులాబిరంగు చేతి గాజులు ధరించిన ఆమె గులాబి అంత స్వచ్ఛంగా కనిపిస్తోంది.అతని కళ్ళలోకి చూసింది. ఉట్టిపడుతున్న డాబు దర్పం, భాషకతీతమైన భావుకత.. అన్నీ కలబోసిన ఒక మహత్తరమైన శక్తి కనిపిస్తోంది. ఏదో తెలియని పాశానికి గురవుతున్నట్లయింది.

"ఏంటి సార్ ఆలోచిస్తున్నారు?"

"మార్టూరు"

"ఓ మా ఊరు గురించా?" చిన్నగా నవ్వింది.

"ఈ ఊరు వస్తున్నానంటే ఏదో తెలియని భయం వేసింది మొదట్లో"

"ఎందుకు?"

"అందరూ పూలబంతులాటలాడుతుంటే.. ఇక్కడివారు బాంబు బంతులాటలు ఆడుకుంటారని విన్నాను."

"నన్ను చూస్తే మీకేమనిపిస్తోంది?"

"ఏదో స్నేహమరిమళం సువాసనలు వెదజల్లుతోంది"

"చెడు అనేది అన్నిచోట్లా ఉంటుంది. కానీ దానికి రూపాలు వేరంతే.

కాంతిపథం వైపు పయనించాలన్న సంస్కారం మనలో నింపుకున్నప్పుడు చీకటి దానంతట అదే అదృశ్యమవుతుంది."

"నువ్వు మంచి మాటకారివే!"

"అవునుసార్! నైతికంగా ఇది వెనుకబడిన ప్రాంతం. ఇక్కడివారు మూర్ఖులు. జీవితం అంటే తీపి ఉండదు. పొడుచుకోవడాలు, నరుక్కోవడాలు, సర్వసాధారణం అని మా ప్రాంతాన్ని ద్వేషభావనతో చూస్తారేగానీ మూలం ఎవరూ కనుక్కోడంలేదు. ఇంకా గట్టిగా చెప్పాలంటే ఈ ప్రాంతం ఆడపిల్లల్ని చేసుకుందుకు ముందుకు రావడానికి భయపడుతుంటారు."

"అంటే"

"అవిద్య, ప్రజలలో చైతన్యం కొరవడడం, నాయకుల దురహంకారాలు ప్రక్కదోవ పట్టిస్తుంటాయి. దానికి తోడు ప్రకృతి సంబంధమైన వైపరీత్యాలు మమ్మల్ని మరింతగా కృంగదీస్తుంటాయి. ఫలితంగా కరువు కాటకాలు. విత్తిన చేలు ఎండిపోవడాలు.. పొట్ట చేత పట్టుకొని వలసపోవడాలు ఇక్కడ సర్వసాధారణం. దీర్ఘకాలిక ప్రణాళికలు లేకపోవడం వలన మనుషులలో నిర్వేదన.. ఫలితంగా ఉద్రేకాలు కక్షలు కార్పణ్యాలు"

ఆవేశంగా చెప్పుకుపోతున్న శ్రీనీల

మాటలు ఆలోచింపచేస్తున్నాయి అతన్ని.

"అయితే నీలా ఆజాగ్రత్తగా ఉంటే నాకు ముప్పు తప్పదంటావ్?"

"ఊరుకోండి సార్. యు ఆర్ అవర్ గెస్ట్. ఇక్కడి ప్రజలు కష్టజీవులు. నిత్యావసరాల కొరకు కష్టపడుతుంటారు. విలాసాలకోసం కాదు."

"వ్యక్తిత్వం చంపుకోనా?"

"మనసు లేదనుకోవడం సరికాదు. వీరి వెనుకబాటుతనాన్ని ఆసరాగా తీసుకొని అవహేళన చేసినపుడు.. ఆధిపత్యం సాధిద్దామని ప్రయత్నించిననాడు హృదయం బద్దలవుతుంది. రక్తం మరుగుతుంది. దానికి అందరూ పెట్టినపేరు ఫ్యాక్షనిజం.

పేదవారి కోపం పెదవికి చేటు.. తెలివితేటలు పరపతికి లోటు అంటుంటారు"

"ఎనీవే ఐ లైక్ యువర్ థింకింగ్.. వాట్ ఎవర్ యు ఆర్ టెల్లింగ్ ఈజ్ సెంట్ పర్సెంట్ ట్రూ... నిన్ను చూస్తే నా మనసులోని ఆ విషభావం తుడిచిపెట్టుకుపోయినట్లుంది" అన్నాడు. ఆమె మాటలతో శీతలపవనాలలో సేదదీరిన అనుభూతిని పొందసాగాడు. డిపార్టుమెంట్ పరంగా అవసరమైన ఇన్ఫర్మేషన్ ఇస్తూ ఆదరంగా మసలుకొనే శ్రీనీల అంటే అమితమైన ఆనందభావనను అనుభవించేవాడు.

"కానీ ఇక్కడి తీవ్రవాదానికి ఈమె మినహాయింపు" అని అనుకోకుండా ఉండలేకపోయేవాడు. క్రమక్రమంగా లావణ్యభరితమైన మనోవికాసంతో, పాలకడలి లాంటి స్వచ్ఛతను సంతరించుకున్న ఆమె అక్కడున్న స్త్రీ పురుషుల నిరంకుశ ధోరణిని అధిగమించి కేదార్ మనోఫలకంపై సమున్నత స్థానం సంపాదించగలిగింది.

* * *

ఫోన్ మరోమారు రింగ్ అవుతుంటే అనుభవాల అలల నుండి ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నాడు.

"సార్ ఏం చేస్తున్నారు?"

"గెస్ చేయలేవా?"

"నా గురించే ఆలోచిస్తున్నారు"

"ఎగ్జాక్ట్లీ"

"మీ మనసులోని మాట కూడా చెప్పగలను."

"ఎలా?"

"మీరు వచ్చిన ఈ కొద్దికాలంలో ఆ పుస్తకాన్ని చదవగలిగాను కాబట్టి"


## ప్రియదత్త పాఠకులకు విశేష కానుక

మీరు 'ప్రియదత్త' సచిత్ర వారపత్రిక అభిమానులా? మీ స్నేహితులు లేదా బంధువులకు 'ప్రియదత్త' పంపాలని భావిస్తున్నారా!

అయితే మేము మీకందిస్తున్నాము ఓ సువర్ణ అవకాశం.

కేవలం మీ మిత్రునికి 20 వారాలు, కాపీ రూ.5/- చొప్పున పోస్టేజితోసహా అందజేస్తాము.

మీరు చేయవలసిందల్లా 'ఆంధ్ర ప్రచురణ ప్రైవేట్ లిమిటెడ్, చెన్నయ్' పేరున రూ.100/- డి.డి.గానీ, లేదా ఎం.ఓ.గానీ పంపండి. మీరు పంపిన ఎం.ఓ. లేదా డి.డి. మాకు అందగానే, మీరు సూచించిన మీ మిత్రులకు 'ప్రియదత్త' ను అందిస్తాము.

## ఈ అవకాశం మార్చి 31, 2004 వరకు మాత్రమే

మీరు ఎవరికైతే పత్రికను పంపదలచారో వారి పూర్తి పేరు, చిరునామాను ఈ క్రింద ఇచ్చిన కూపన్‌లో నింపి 'ఆంధ్ర ప్రచురణ ప్రైవేట్ లిమిటెడ్, 103/1 లజ్ చర్చ్ రోడ్, మైలాపూర్, చెన్నయ్ - 600 004' కు పంపండి.

వారానికి 5 మందికి చొప్పున నాలుగు వారాలు పంపమన్నా మాకు అభ్యంతరం లేదు. దూరప్రాంతాలలో (ఇండియాలో ఎక్కడైనా) వున్న మీ బంధుమిత్రులకు సాహితీ కుసుమంగా అందించవచ్చు.

నేడే ప్రయత్నించి చూడండి.

- సర్క్యులేషన్ మేనేజర్

### ప్రియదత్తను అందుకునే వారి చిరునామా

పేరు : ..............................

చిరునామా : ..............................

..............................

..............................

పిన్‌కోడ్ : ..............................


"ఆ పుస్తకంలో నీకు నచ్చిన పేజీ ఏమిటి?"

"ప్రెషర్స్ ఎన్ని ఉన్నా బేలెన్సింగ్‌గా, రిజిడ్‌గా నవ్వుతూ ఉండగల్గడం.. మరి నాలో మీకు నచ్చిన అంశం?"

"ఒకసారి చెప్పావే.. మెడిసిన్ సీటు కాదని నచ్చిన కామర్స్ డిగ్రీలో చేరాననడం".

"నన్ను ఓ ఫూల్ అనుకుంటున్నారు కదూ?"

"కాదు... యు ఆర్ ఎ పెక్యూలియర్ లేడీ"

"అంటే అనామకురాలనుకోవచ్చా?"

"అది అనామకం కాదు. అమాయకత్వం ఇన్ బిల్ట్ ఇన్నోసెన్సీ"

"థాంక్స్"

"అంటే ఆ మంచిని ఆసరాగా తీసుకొని మీ శ్రమశక్తిని దోచుకోవచ్చన్నమాట"

"అప్పుడు అంతా విస్ఫోటమే"

"నేను నమ్మను"

"నమ్మకపోవడమే ఇద్దరికీ మంచిది"

"అదేంటి?"

"మీరంటే నాకిష్టం కాబట్టి"

"యసరు బియ్యంలో శాంపిల్ అన్నం మెతుకులా ఉంది వరస"

"అంటే?"

"ఇక్కడివారంతా చాలా కరుకుగా ఉంటారని అనుకున్నా.. నీ పరిచయం నా ఊహ తప్పని తేల్చి చెప్పింది"

"నిద్రపోరా"

"తీద్దామన్నా కునుకురావడం లేదు"

"ప్రొడక్ట్ అంతా బాగానే ఉంది. ఇప్పుడు రాత్రి పన్నెండు కావస్తోంది. నిద్రపట్టకబోతే చూస్తూ నిద్రపోండి. గుడ్ నైట్" శ్రీనీల ఫోన్ పెట్టేసింది.

ఆనందంతో పూలజల్లు కురిసినట్లనిపించింది అతని అంతరంగానికి. మర్నాడు ఉదయాన్నే యధాప్రకారం ప్లాంట్‌కి వెళ్ళాడు.

"అమ్మగారూ ఈమె ఇబ్బందుల్లో ఉన్నానంటే గత నెల జీతంలో వెయ్యి రూపాయలు అప్పుగా ఇచ్చానమ్మా. కానీ ఇప్పుడు అడిగితే ముఖం చాటేస్తోంది" సోములమ్మ మరో ఆమెను తీసుకొచ్చి శ్రీనీలకి కంప్లయింట్ చేస్తోంది.

ఇద్దరి వాదనలు విన్న తరువాత శ్రీనీల,

"నువ్వు డబ్బు తీసుకోలేదని అంటే ఇక్కడ నమ్మేదెవరు? సోములమ్మ ఇవ్వకుండా నీకు సొమ్మిలిచ్చానని అబద్ధం చెప్పేరకం కాదు. మర్యాదగా ఆమె డబ్బు తిరిగివ్వకపోతే రేపటి నుండి పనికి వచ్చే అవసరాన్ని కోల్పోతావు"

అని కఠినంగా మాట్లాడటంతో ముందు డబ్బు ఇవ్వలేదని అబద్ధం చెప్పిన రెండో ఆమె తప్పు ఒప్పుకొని నెలకు ఐదు వందలు చొప్పున తీర్చడానికి రాజీ కుదుర్చుకుంది.

విషయాన్ని లీలగా గ్రహించిన కేదార్ ఆమె చాకచక్యానికి ఆశ్చర్యపోయాడు. ఆ క్షణంలో ఆమె అపురూపమైన వస్తువుగా అనిపించ సాగింది. క్రమంగా అతనిలో తాను ఒంటరి అన్న భావన తుడిచిపెట్టుకుపోయింది. శ్రీనీల మేనరిజమ్స్‌తో అతనికి అనుభూతి గులాబీల గుబాళింపుతో అలరారుతున్నట్లయింది.

తనలోని భావరాగం ఆమె పట్ల ప్రియభావనగా స్పందించడంతో మనసులోని మాట మరుమల్లెల మూట అయింది.

"శ్రీనీ నిన్ను ప్రేమిస్తున్నానేమోనని అను మానంగా ఉంది. నీచేత ప్రేమింపబడాలంటే ఏం చెయ్యాలని హృదయం ప్రశ్నిస్తోంది."

మాయిశ్చర్ శాంపిల్స్‌ని ఇన్‌ఫ్రాలైజర్‌లో చెక్ చేస్తూ విస్మయంగా చూసింది విప్పారిన నేత్రాలతో.

"యస్.. నా వ్యక్తిగతానికి ఏది వద్దనుకున్నానో వాటిని అనుభవించక తప్పలేదు ఇన్నాళ్ళు" మూసుకున్న ఆ కళ్ళలో ఒకింత వేదన గోచరిస్తోంది.

"నాకు లవ్ కావాలి.. అదీ నీతో"

".........."

"ఎందుకో పెళ్ళి అనేది నాకు ఇష్టం లేదు"

"............"

"ఐ వాంట్ టు ఎంజాయ్ మై లైఫ్"

"ఎంజాయ్ చేస్తూనే ఉన్నారుగా"

"నాకీ ప్లాన్డ్ లైఫ్ ఇష్టం లేదు"

"..........."

"తాత, అమ్మ, నాన్నల వలన జరిగిపోయింది. చదువు, బట్టలు, ఇష్టాలు, హాబీలు అన్నీ వాళ్ళు చెప్పినట్లుగానే చేశా ఇన్నాళ్ళూ."

".............."

"వాళ్ళు నా స్వేచ్ఛను హరించి వేశారు"

".............."

"నాకు రఫ్‌గా మసలాలని ఉంది. సాధారణ స్థాయిలో బ్రతకాలని ఉంది."

".............."

"షేవ్ చేసుకోకుండా ఉండాలని ఉంది. నలిగిన బట్టలతో మసలాలని ఉంది.. జులాయిలా అందరికీ కనిపించాలనుంది. కానీ అన్నీ వాళ్ళు చెప్పినట్లుగానే చేశాను. ఒక ఇమేజ్‌ని అలవాటు చేసి ఆ చట్రంలో నన్ను బందీని చేశారు. సాంప్రదాయం ముసుగేసి నన్ను మోడ్ మాన్‌గా తయారుచేశారు."

అతని మాటల్ని వింతగా ఆలకిస్తోంది. జీవితంలో అతి ముఖ్యమైన ఈ చదువు... ఈ ఉద్యోగం కూడా నావి కావు. నేను ఉద్దేశించు కున్నవి కావు.

"నెక్స్ట్ వాట్!" అంది ఆతృతగా.

"ఐ వాంట్ టు ఎంజాయ్ మై లైఫ్

"మా వాళ్ళు ఫస్ట్ షో సినిమా మాత్రమే చూడమంటారు. కానీ సెకండ్ షో అంటే నాకిష్టం. తరువాత రోడ్లమీద తిరగాలనుం టుంది. ఉద్యోగం రాగానే వ్యక్తిత్వం వచ్చింది. అందుకే నాకు నచ్చిన రీతిలో లైఫ్‌ని

ప్రియదత్త పాఠకులకు ఉచిత వైద్య సహాయం

## ఉచిత కాటరాక్టు ఆపరేషన్లు

ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ, మహిళా విభాగం వారి సహకారంతో, ప్రముఖ నేత్ర వైద్యులు **డా॥ ఎం.ఎస్. రాజుగారు, తమ సంధ్యా హైటెక్ కేర్‌విజన్ సెంటర్, కాళేశ్వరరావురోడ్, సూర్యారావుపేట, విజయవాడవారి** ఆధ్వర్యంలో ప్రతిరోజు వందమందికి కాటరాక్ట్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించే ఈ ఆపరేషను చేయించుకున్నవారు అదేరోజు సాయంత్రం ఇళ్ళకు వెళ్ళిపోవచ్చునని, నిర్వాహకులు చెబుతున్నారు. ఈ ఆపరేషన్ చేయించుకున్నవారికి కళ్ళజోడు ఉచితంగా అందజేయబడుతుంది.

ప్రముఖ సంఘసేవకురాలు, రాష్ట్ర ఆర్యవైశ్య మహిళాసభ జనరల్ సెక్రటరీ, శ్రీమతి కొల్లేపల్లి రత్నావతిగారి నిర్వహణలో ఈ ఉచిత ఆపరేషన్ కార్యక్రమం నిర్వహించ బడుతోంది. వివరాలు 0866-2438956 విజయవాడకు ఫోన్‌చేసి తెలుసుకొనవచ్చు.

ఆపరేషన్ చేయించుకోదలచినవారు ఈ క్రింది కూపన్ నింపి, ఈ కూపన్‌తో డాక్టర్ ఎం.ఎస్. రాజుగార్ని కలిసి తగినవిధంగా సహాయం పొందవచ్చు. బి.పి., షుగర్ వున్నవారు అవి తగ్గేందుకయ్యే మందులు వారే సమకూర్చుకోవలసి ఉంటుంది.

**సంప్రదించే రోజులు** : వారంలో ప్రతి గురు, శుక్రవారాలు.

**సమయం** : మధ్యాహ్నం 2 గంటల నుండి మాత్రమేనని గమనించాలి.

ఈ మహత్తర అవకాశం వినియోగించుకోండి.

మరిన్ని వివరాలకు శ్రీమతి కె.రత్నావతి, రాజమండ్రి 0883-2465583కి ఫోన్ చేయవచ్చు.

**- ఎడిటర్**

**ప్రియదత్త ఆర్యవైశ్య మహిళా విభాగ్ ఉచితకానుక**

**ఉచిత కాటరాక్ట్ ఆపరేషన్ కూపన్**

సంచిక తేదీ : **18-02-2004**

పేరు:...................................................................

వయస్సు : ........... స్త్రీ / పు ........... వృత్తి : .........................

చిరునామా : ..........................................................

...............................................................................

...............................................................................

..................................................పిన్‌కోడ్ : .......................

ఈ కూపన్ గలవారు సంవత్సరంలోగా

ఎప్పుడైనా ఉచిత ఆపరేషన్‌కు అర్హులు

అనుభవించానుకుంటున్నాను."

"అంటే?"

"అమ్మాయిలతో మాట్లాడటం.. కవ్వించడం.. కలిసి తిరగడం.. తన ఒడిలో సేదదీరి భావాల్ని పంచుకోవడం.. ఆమె అధరామృత ధారల్లో పునీతమవ్వడం.. కౌగిలిలో బంధించి బంధాన్ని రగల్చడం."

"పరవాలేదే.. సార్ ఏదో అనుకున్నా.. సరసమయులే" అంది నవ్వుతూ.

"నాకు నచ్చిన చదువును అందుకోలేక పోవడం నా వీక్‌నెస్.. మీ వాళ్ళను కాదని మెడిసిన్ ఒదిలి నీకు నచ్చిన మార్గాన్ని ఎంచుకోవడం నీ స్ట్రాంగ్‌నెస్. అందుకే నీపట్ల ఆకర్షింపబడ్డాను. నా ఎంజాయ్‌మెంట్‌కి నిన్ను ఎన్నుకున్నాను."

ఒక్కసారి భూగోళం బద్దలైన అనుభూతి. అంతవరకూ నవ్వుతూ మాట్లాడిన ఆమె ముఖంలో ఏదో తెలియని మార్పు. స్వచ్ఛమైన సహజత్వంతో అలరారిన ముఖం ఎర్రని కందగడ్డే అయింది. కళ్ళల్లో రౌద్రం, కోపంతో వణుకుతున్న పెదాలు, వశం తప్పి వేరే అక్షరాలను టైప్ చేస్తున్న చేతులు. ఒక్కసారి అతని పట్ల ఆమెలో ఏహ్యభావం కదలాడింది.

అప్పటినుండి ఆమె అంతరంగంలో తెలియని భావ విస్ఫోటం. ఆ ముఖంలో నవ్వు ఆవిరై నైరాశ్యం నెలకొంది. హాయ్ చెప్పిన పెదాలు ఊహూ అన్నట్లుగా మిన్నకుండిపోయాయి. ఉలుకూ పలుకూ లేక యాంత్రికంగా తన పని తాను చేసుకుపోతున్న శ్రీనీలను చూస్తే తెలియని బాధ అతన్ని తొలచివేయసాగింది.

"అనవసరంగా ఆమెను కదిలించి ఉంటాను. మనసులో మాట బయటపెట్టి ఆమెను కవ్వించాలనుకుంటే కథ అడ్డం తిరిగింది." కేదార్ మనసు మూగగా రోదించసాగింది.

ఎంత మంచి వ్యక్తిత్వం ఆమెది. తల్లిదండ్రులు నువ్వు డాక్టరు కాలేవని హేళన చేస్తే కష్టపడి ర్యాంక్ సంపాదించి తానేమీ తీసిపోనని నిరూపించి అప్పుడు తనకు నచ్చిన కోర్సులో చేరింది. అది అవివేకమని ఇతరులకు అనిపించినా తాను ఇష్టమైన మార్గాన్ని వీడని ఆ పట్టుదల అతన్ని అమితంగా ఆకర్షించింది.

"ఇక్కడివారంతా సంస్కారశూన్యులని భ్రమపడ్డాను. కానీ ఆహ్లాదకరమైన ఆ హృదయలావణ్యం తనని మరో ఆలోచనవైపు నడిపించింది. ఫలితంగా ఆమె కోపానికి, అసహ్యానికి గురయ్యాను" అనుకుంటూ తెలియని బాధతో మిన్నకుండిపోయాడు.

* * *

"కేదార్ జీ గుడ్‌మార్నింగ్" ఇచ్చిన ఎసైన్‌మెంట్‌ని పూర్తిచేసుకుని తిరుగుప్రయాణానికి సిద్ధమవుతున్న అతను మొదటిసారి తన గెస్ట్‌హౌస్ రూంకి వచ్చిన శ్రీనీలను చూసి తడబడ్డాడు. తాను కలకంటున్నానన్న భావన కదలాడింది అతని ముఖంలో.

"రా నీలా!" సాదరంగా ఆహ్వానించాడు లేని నవ్వు తెచ్చిపెట్టుకుంటూ. స్నఫ్ కలర్ చూడీదార్‌లో మరింత స్మార్ట్‌నెస్‌ని సంతరించుకున్న ఆమె చెబుతోంది చూపులతో మాటలు. సూట్‌కేస్ సర్దుకుంటూన్నవాడల్లా చేస్తూన్న పనిని ఆపి ఆమె కళ్ళలోకి చూశాడు. మొదటిసారి చూసిన ఆ కంటి మెరుపు సజీవంగా అలాగే ఉంది.

చిన్నగా నవ్వింది. కొన్ని నెలల తరువాత చూసిన అమృతప్రాయమైన ఆ దరహాసం కళాత్మకంగా కనిపిస్తోందతనికి.

"నీలా! కొంచెం ముందరకు వెళ్ళి నీ మనోభావాలను దెబ్బతీసిన నన్ను మన్నిస్తావు కదూ!"

"అవన్నీ ఇప్పుడెందుకు?"

"నీ మది మందిరంలోని సున్నితత్వాన్ని గుర్తించక ఒకడుగు ముందుకు వేసి మాట్లాడినది వాస్తవం. దానికి ఎంతో కొంత కోల్పోయినది కూడా నిజం"

"నీ అన్ ప్లాన్డ్ లైఫ్‌లోని మాధుర్యాన్ని నేనూ పంచుకోవాలనుంది"

"మీ మార్వారు వారి మాటల భావాలు వేరులే" ఆశ్చర్యం నుండి నెమ్మదిగా తేరుకొని అన్నాడు.

"నిజం.. నీ ఒడిలో సేదదీరాలని.. నీ కౌగిలిలో కరగాలని, పెదాల స్నేహాన్ని పండించాలని... అర్ధరాత్రి సెకండ్ షోలు..నీతో కలిసి తిరగాలని"

"ఏమిటో ఈ మార్పు.. విస్ఫోటం నుండి బయటపడ్డ విజేతలా ఉంది నాకు.".

"యస్.. ఆనాటి నీ మాటలు నన్ను కన్విన్స్ చేయలేకపోయాయి. కానీ నా ఆగ్రహాన్ని మన్నించి, వ్యవహారాన్ని జటిలం చేయకుండా నీ పరిధిలో నువ్వు నిలబడ్డ సంస్కారం నన్ను ఆకర్షించింది. క్రమంగా నన్ను మరింత ఆటపట్టిస్తావని ఆశపడ్డాను. కానీ నా వ్యక్తిత్వానికి భంగం కల్గించని వ్యక్తిత్వం నీదని గ్రహించి పొంగిపోయాను."

"మీరు నుండి నీవు" లోకి దిగిన శ్రీనీల మాటలతో, ఆత్మీయతావనంలో సంచరిస్తున్న భావన కదలాడింది అతనిలో.

"సశేషమైన మనిషి జీవితంలో మంచి చెడు, కష్టం సుఖం అనేవి మిశ్రమంగా రెండు పార్శ్వాలు. అవి ఆయా పరిస్థితులనుబట్టి ప్రభావితం చెందుతుంటాయి. ఈ ఊరు అంటే నాకు మొదట్లో చిన్న చూపు. సంస్కారహీనులని వివేకం విచక్షణలేని మూర్ఖులని నా ఉద్దేశ్యం. కానీ నిన్ను చూసిన తరువాత నాలో తీయని కొత్తభావం. తన ఆత్మగౌరవానికి భంగం కలిగినప్పుడు మానవుడు దానవుడుగా రూపాంతరం చెందుతాడు. అలాగే వివేకాన్ని సున్నితంగా స్పృశించినవాడు కరుడుగట్టిన తీవ్రవాది కూడా కరుణామయుడవుతాడు."

"అంటే మంచి చెడ్డల బ్రతుకు నాణానికి వ్యక్తిత్వం మూడో పార్శ్వమన్నమాట" కిలకిలా నవ్వింది.

ఆ నవ్వులో 'తను కోరుకున్న బ్రతుకు రూపాన్ని లిఖించి అద్భుతంగా తీర్చిదిద్దిన వలపు వీచిక' అన్న మధురమైన భావన కదలాడుతోంది అతని మనసు కాన్వాస్‌పై.

**(అయిపోయింది)**

